# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక న్యూస్

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శుక్రవారం 1 నవంబర్ 2024

Digital Edition





# గూగుల్ సీఈవో తో నారా లోకేశ్ భేటీ

ప్రజా గొంతుక డెస్క్ ఏపీ మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా శాన్‌ఫ్రాన్సిస్కోలో గూగుల్ క్లౌడ్ సీఈవో, వైస్ ప్రెసిడెంట్లతో ఆయన భేటీ అయ్యారుఏపీ మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా శాన్‌ఫ్రాన్సిస్కోలో గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్, వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలేతో ఆయన భేటీ అయ్యారు. విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్ డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని.. యువతలో నైపుణ్యాభివృద్ధి, స్మార్ట్ సిటీ కార్యక్రమాలకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ-గవర్నెన్స్, డిజిటల్ విద్యకు ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని ప్రతిపాదించారు. సహచర బృందంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని గూగుల్ క్లౌడ్ ప్రతినిధులు తెలిపారు.

"ఆంధ్రప్రదేశ్ క్లౌడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ హబ్గా తయారవుతోం విశాఖలో డేటా సెంటర్ల ఏర్పాటుపై దృష్టి సారించాం. పీపీపీ మోడల్లో గూగుల్ క్లౌడ్ డేటా సెంటర్ ఏర్పాటు అంశాన్ని పరిశీలించండి. డేటా సేవలరంగ పెట్టుబడులకు విశాఖలో అనుకూల వాతావరణం ఉంది. గ్లోబల్ టెక్ హబ్ మారబోతున్న ఏపీలో పెట్టుబడులు పెట్టండి" అని కోరారు. అనంతరం సేల్స్ ఫోర్స్, ఇండియాస్పోరా, యూఎస్ ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. వివిధ అంశాలపై వారితో చర్చించారు.




# పోలీసులకు 'గృహమంత్రి దక్షతా పదక్' అవార్డులు

ప్రజా గొంతుక డెస్క్ తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు పోలీసులకు కేంద్రీయ గృహమంత్రి దక్షతా పదక్ అవార్డులు దక్కాయి.ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ఈ ఏడాదికి గానూ 'కేంద్రీయ అవార్డులను కేంద్ర హోంమంత్రిత్వ శాఖ గురువారం ప్రకటించింది. ప్రత్యేక ఆపరేషన్లు, దర్యాప్తు, ఫోరెన్సిక్ సైన్స్ తదితర విభాగాల్లో అసాధారణ ప్రతిభ కనపరిచిన పోలీసు సిబ్బందికి ఈ అవార్డులను అందజేయనుంది. దేశవ్యాప్తంగా 463 మంది పోలీసు సిబ్బందికి ఈ అవార్డులను ప్రకటించారు. ఇందులో తెలుగు రాష్ట్రాలకు చెందినవారు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణసహా అస్సాం, బిహార్, అరుణాచల్ ప్రదేశ్, ఛత్తీస్గఢ్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలు, దిల్లీ, జమ్మూకశ్మీర్, చండీగఢ్ తదితర కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన పోలీసులు, సీఆర్పీఎఫ్, సీబీఐ, ఎన్ఐఏ, ఎన్సీపీ, ఐటీబీపీ వంటి కేంద్ర సాయుధ బలగాల సిబ్బందికి ఈ అవార్డులను ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఇద్దరు ఎస్పీలు, తెలంగాణ నుంచి ఒక ఎస్పీతో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు పోలీసు కానిస్టేబుళ్లకు ఈ పురస్కారాలు దక్కాయి.

# తితిదే ఛైర్మన్ గా బీఆర్ నాయుడు

ప్రజా గొంతుక డెస్క్ తిరుమల తిరుపతి దేవస్థానాల (తితిదే) ధర్మకర్తల మండలిని 24 మందితో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఛైర్మన్గా టీవీ5 ఛానల్ అధినేత బీఆర్ నాయుడిని నియమించింది. సభ్యులుగా ముగ్గురు ఎమ్మెల్యేలతోపాటు వివిధ రంగాల నుంచి మరో 20 మందికి అవకాశం కల్పించింది. పాలకమండలిలో సగానికి పైగా ఇతర రాష్ట్రాల వారికి పదవులు దక్కాయి. తెలంగాణ నుంచి ఐదుగురు, కర్ణాటక నుంచి ముగ్గురు, తమిళనాడు నుంచి ఇద్దరు, మహారాష్ట్ర, గుజరాత్ నుంచి ఒక్కొక్కరు చొప్పున ఉన్నారు.



తెదేపాలో అంకితభావంతో పనిచేసిన నన్నూరి నర్సిరెడ్డి, మల్లెల రాజశేఖరౌ గౌడ్, వైద్యం శాంతారాం, తమ్మిశెట్టి జానకీదేవి తదితరులకు తితిదే సభ్యులుగా అవకాశం కల్పించారు. మిత్రపక్షాలైన జనసేన తరఫున ముగ్గురు, కేంద్ర భాజపా సిఫార్సు చేసిన ముగ్గురిని నియమించారు. రాష్ట్ర భాజపా నుంచి ప్రతిపాదన అందిన తర్వాత మరొకరిని సభ్యునిగా నియమించనున్నారు. పాలకమండలిలో ఐదుగురు మహిళలకు చోటు దక్కింది. తొలిసారిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసి పదవీ విరమణ చేసిన మాజీ జస్టిస్కు సభ్యుడిగా బాధ్యతలు అప్పగించారు. ఒక ప్రవాసాంధ్రునికి కూడా అవకాశం దక్కింది.

# ఉక్కు మహిళ ఇందిరాగాంధీ



ప్రజా గొంతుక డెస్క్ ప్రపంచంలోనే ఇందిరా గాంధీ ఉక్కు మహిళగా పేరొందారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్ గౌడ్‌అన్నారు.ప్రపంచంలోనే ఇందిరా గాంధీ ఉక్కు మహిళగా పేరుపొందారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్ గౌడ్ అన్నారు. ఇందిరాగాంధీ వర్ధంతి, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా గాంధీ భవన్లో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, సీనియర్ నేత వి.హనుమంతరావుతో కలిసి వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. ఆమెను అనుసరిస్తూ పీవీ నరసింహారావు భూ సంస్కరణలు తీసుకొచ్చారని చెప్పారు. సర్దార్ వల్లభాయ్ పటేల్, నెహ్రూ మంచి స్నేహితులన్నారు.ఈరోజుకు కూడా అన్ని ప్రభుత్వాలు ఇందిరమ్మ పాలన తేవాలని ఆదర్శంగా తీసుకుని చిరస్థాయిగా నిలుస్తున్న ఇందిరమ్మకు కాంగ్రెస్ పార్టీ ఘన నివాళులు అర్పిస్తున్నామన్నారు. యువత ముఖ్యంగా మహిళలు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ఏ విధంగా తమ తమ రంగాల్లో వృత్తి, వ్యవహారపరంగా ఎలా ఉండాలనేదానికి ఇందిరా గాంధీ ఆదర్శంగా నిలిచారు. అందుకే మరోసారి ఇందిరమ్మ లాంటి నాయకురాలు ఆమె ఇచ్చిన స్ఫూర్తి ఈ దేశ యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రపంచ స్థాయిలో నిలిచిన నాయకురాలు ఇందిరాగాంధీ అని కొనియాడారు. అత్యధిక కాలం ప్రధానిగా చేసిన ఇందిరా గాంధీకి కాంగ్రెస్ పక్షాన, హైదారాబాద్ కాంగ్రెస్ పక్షాన ఘన నివాళులు అర్పిస్తున్నట్లు మంత్రి పొన్నం పేర్కొన్నారు.

# సైనికులతో మోదీ దీపావళి వేడుకలు


ప్రజా గొంతుక డెస్క్ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏటా దీపావళి వేడుకలను సరిహద్దుల్లో గస్తీ కాసే జవాన్లతో కలిసి చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగించారు. గుజరాత్ పర్యటనలో ఉన్న ప్రధాని అక్కడి కచ్ ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తున్న సరిహద్దు భద్రతా దళం, ఆర్మీ, నేవీ, వాయుసేన సిబ్బందితో వేడుకలు చేసుకున్నారు.కచ్లోని సర్ క్రీక్ ప్రాంతంలో గల లక్కీ నాలాకు మోదీ బోటులో చేరుకున్నారు. సైనిక దుస్తుల్లో వచ్చిన మోదీ.. భద్రతా సిబ్బందికి మిఠాయిలు తినిపించి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ భౌగోళిక ప్రాంతంలో విధులు నిర్వహించడం చాలా క్లిష్టతరమైనది. పగలు అత్యధిక వేడి, రాత్రుళ్లు అత్యధిక చలి ఉంటుంది.అంతకుముందు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని కేవడియాలోని ఐక్యతా విగ్రహాన్ని ప్రధాని సందర్శించారు. పటేల్ విగ్రహానికి నివాళులర్పించి స్థానికులతో కలిసి ఐక్యతా ప్రమాణం చేశారు. అనంతరం నిర్వహించిన జాతీయ ఐక్యతా దివస్ పరేడ్లో పాల్గొని సైనిక సిబ్బంది విన్యాసాలు, కళాకారుల ప్రదర్శనలను వీక్షించారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పటినుంచి మోదీ ఏటా సరిహద్దుల్లో సైనికులతో కలిసి దీపావళి వేడుకలు చేసుకుంటున్నారు. దళాలతో ముచ్చటించి.. వారికి స్వీట్లు తినిపించి సరదాగా గడుపుతూ వారిలో స్ఫూర్తిని నింపుతున్నారు. 2014లో మోదీ తొలిసారి సియాచిన్లో సైనికులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. 2022లో కార్గిల్లో, గతేడాది చైనా సరిహద్దులోని లేప్చా (హిమాచల్ ప్రదేశ్) సైనిక శిబిరంలో వేడుకలు చేసుకున్నారు.



## వన్ నేషన్- వన్ ఎలక్షన్

# అమలు అసాధ్యం

ప్రజా గొంతుక డెస్క్ మోడీ ప్రభుత్వం వన్ నేషన్-వన్ ఎలక్షన్ అమలు చేసేందుకు రెడీ అవుతోంది. ఇప్పటికే జమిలి ఎన్నికల నివేదికకు మోడీ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. నవంబర్లో జరిగే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో వన్ నేషన్-వన్ ఎలక్షన్ బిల్లు ప్రవేశపెట్టేందుకు సిద్ధపడుతోంది. అయితే జమిలి ఎన్నికలను దేశంలో కొన్ని పార్టీలు స్వాగతిస్తుండగా.. మరికొన్ని పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి.తాజాగా జమిలి ఎన్నికలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే స్పందించారు. దేశంలో వన్ నేషన్-చన్ ఎలక్షన్ అమలు చేయటం ఎట్టిపరిస్థితుల్లో సాధ్యం కాదని ఖర్గే తేల్చిచెప్పారు. దేశంలో 'వన్ నేషన్ వన్ ఎలక్షన్'ను అతిత్వరలో అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురువారం చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు.



## సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన ఆకుల ఇంద్రసేనారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం 8 వార్డుకు చెందిన సుక్క శ్రీనివాసు గత కొన్ని నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో వారికి వైద్య చికిత్స ఖర్చులకోసం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిపారసుతో మంజూరైనా , సిఎం సహాయనిది 60 వేల రూపాయల చెక్కును బ్లాక్ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి స్థానిక కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్ తో కలిసి అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేద ప్రజలకు సంజీవిని లాంటిదని ప్రతి ఒక్కరూ ఈ పథకం ఉపయోగించుకోవాలని అన్నారు,ఈ కార్యక్రమంలో 8వార్డ్ అధ్యక్షులు పాశం శ్రీనివాస్ మరియు గ్రామ పెద్దలు పాశం భీమయ్య ఉదరి వెంకటేష్ మహాజన్ మునుకుంట్ల మల్లేష్, దేశట్ల బిక్షం గోపన పోయిన నరసింహ గుండె బోయిననరసింహ ఎర్ర స్వామి గోపన బోయినమహేష్ యాదవ్ జాజుల గణేష్ ఎర్ర శంకర్ బద్రి గాలయ్య బద్రి బాలరాజు రాసాల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ జిల్లా గవర్నర్ల పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన లయన్స్ క్లబ్.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



పూర్వ 320జి జిల్లా గవర్నర్లు పి డి జి లయన్ హన్మండ్ల రాజిరెడ్డి ఏం సి సి , పి డి జి లయన్ అనంతుల శివప్రసాద్ పుట్టిన రోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మునిసిపల్ పరిధిలోని పూసాల గ్రామ శివసాయి ఇండస్ట్రీస్ ఆవరణలో క్లబ్ సభ్యులు 15 కొబ్బరి మొక్కలను నాటారు.ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టి భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన, సురక్షితమైన పర్యావరణాన్ని అందించి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, కోశాధికారి పూసాల సాంబమూర్తి సభ్యులు చకిలం వెంకటేశ్వర్లు, నాగమల్ల ప్రశాంత్ కుమార్, పల్ల అనిల్ కుమార్, ఆడేపు పాండు రంగ, పల్ల శరత్ కుమార్, దేవల్ల నరేందర్, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై లైటింగ్ సిస్టం ప్రారంభించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా





మందమర్రి పట్టణంలో గురువారం చెన్నూరు ఎమ్మెల్య రైల్వే ఓవర్ బ్రిడ్జి పై 40 లక్షలతో సెంట్రల్ లైటింగ్ సిస్టం మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలతో కలిసి ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూకాంగ్రెస్ ప్రజా పాలనలో రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల వరకు పేదలకు వైద్యం అందుతుంది.ఇందిరమ్మ ఇళ్ల ను అర్హులైన పేదలకు పారదర్శకంగా అందించేందుకు ఇందిరమ్మ కమిటీలను కాంగ్రెస్ ప్రభుత్వం వేసింది.చెన్నూరు నియోజక వర్గం లో 500 కోట్లతో పలు అభివృద్ధి పనులు నడుస్తున్నాయి.వచ్చే ఏడాది లో చెన్నూరు రూపు రేఖలు మారనున్నాయి.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసేందుకు సిఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు.మందమర్రి ప్రజలకు దీపావళి కానుక గా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది మ ఎక్కడ అయితే సెంట్రల్ లైటింగ్ అవసరమో అక్కడ కూడా ఏర్పాటు చేస్తాం ఇప్పటికే రోడ్డు డ్రైనేజ్ పై ఫోకస్ పెట్టాం మీ వార్డుల్లో ఎక్కడ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకు రండి ఇప్పటికే 108,102 అంబులెన్స్ అందుబాటు లో ఉన్నాయి అవి సరిపోకపోతే ఇంకా ఇస్తాం..మరొకటి కూడా ఏర్పాటు చేస్తాం అందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలి రాజీవ్ ఆరోగ్య శ్రీ ని.అందరూఉపయోగించుకోవాలి.. ప్రైవేటు ఆసుపత్రుల్లో వృధా ఖర్చు చేయకూడదు అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇందిరాగాంధీ వర్ధంతినీ ఘనంగా నిర్వహించిన రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్ కమిటీ

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా




రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించినారు అనంతరం వారు మాట్లాడుతూఇందిరా గాంధీ దేశానికి సేవ చేసిన సేవలను కొనియాడుతూ దక్షిణాసియాలో నే శక్తివంతమైన దేశంగా మార్చిన ప్రధానమంత్రి అని , ఇందిరాగాంధీ హయాంలోనే అన్వ అస్త్ర ప్రయోగాలు మొదలయ్యాయి అని, గరీబ్ హటావో నినాదం లో పేదరిక నిర్మూలనకు అనేక సంక్షేమ కార్యక్రమాలను తీసుకువచ్చి బీద పేద ప్రజలను అన్ని రకాలుగా ఆదుకొవటానికి కృషి చేసారని పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు గారు వారి సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సెక్రెటరీ పిన్నింటి రఘునాథరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, మహంకాళి శ్రీనివాస్,కట్ల రమేష్,గోపు రాజ%శీ% బత్తుల వేణు,నల్లూరి రాజు,మస్కం సంపత్ మహిళా నాయకురాళ్లు శారదా, సునీత, సృజన, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు ఎమ్మెల్యే..

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కేపీ వివేకానంద దీపావళి పండగ సందర్భంగా మాట్లాడుతూ చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని అన్నారు. దీపావళి పర్వదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు కలగాలని, ప్రతి ఇంటా కోటి ఆనందాల దీపాలు వెలగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ప్రతీ ఇంటి లోగిలి కార్తీక దీపకాంతులతో, అన్నదాత కళ్లల్లో ఆనందపు కాంతులు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. అజ్ఞానాంధకారాలు తొలగించి విజ్ఞానపు వెలుగును దీపావళి ప్రసాదించాలి అని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. దీపావళి యొక్క దైవిక కాంతి మన అందరికీ శాంతి, శ్రేయస్సు, ఆనందాన్ని అందిస్తుందని అన్నారు. దీపావళి చెడుపై మంచి సాధించే విజయాన్ని సూచిస్తుందని ఆయన తెలిపారు. దీపావళి సందర్భంగా ఆనంద ఉత్సవాలతో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సురక్షితంగా దీపావళి పండుగను జరుపుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

# కార్తీకమాసం అతి పవిత్రం

నవంబర్ 2 నుంచి కార్తీక మాసం ప్రారంభం

శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ






ప్రజా గొంతుక న్యూస్, సూర్యా పేట: కార్తీకమాసం అత్యంత పవిత్రమైందని కార్తీక మాసం నవంబర్ రెండో తారీకు నుంచి ప్రారంభమై డిసెంబర్ ఒకటో తారీకువరకు కార్తీక మాసం ఉంటుందని స్థానిక శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు అర్చక సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు వలివేటి వీరభద్ర శర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 2 నుంచి డిసెంబర్ 1 వరకు కార్తీకమాసం సందర్భంగా నెల రోజులపాటు నిత్యాభిషేకం స్థానిక దేవాలయం నందు నిర్వహించబడుతుందని తెలిపారు. నవంబరు 15 శుక్రవారం రోజున కార్తీక పౌర్ణమి సందర్భంగా రుద్రాభిషేకం, నవంబర్ 29 శుక్రవారం రోజున స్వామి వారి శాంతి కళ్యాణం అత్యంత వైభవంగా జరుగుతుందని చెప్పారు. కృత్రికా నక్షత్ర సమీపంలో చంద్రుడు సంచరించడం వలన ఆనెలకు కార్తీకమాసం అనే పేరు వచ్చిందని తెలిపారు. న కార్తీక సమోమాసః అని స్కంద పురాణం చెబుతుంది. అంటే కార్తీకంతో సమానమైన మాసం లేదని అర్థం. శివకేశవులకు అత్యంత ఇష్టమైన ఈ నెలలో భగవంతుడిని భక్తితో మనసారా తలుచుకొని దీపం వెలిగిస్తే సకల పుణ్య నదుల్లో స్నానం చేసిన ఫలం సిద్ధిస్తుందని పేర్కొన్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో కార్తీకమాసాన్ని ఆచరిస్తే సకల శుభాలు కలుగుతాయని వెల్లడించారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



భారతదేశ మాజీ తొలి మహిళా ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ 40 వ వర్ధంతి కార్యక్రమాన్ని హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ ఆదేశాల మేరకు ఇల్లంతకుంట మండలంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉక్కు మహిళ వీర వనిత గరీబ్ హటావో నినాదంతో పేదరికాన్ని తొలగించి దేశాన్ని రక్షించండి అనే నినాదంతో పిలుపునిచ్చి అన్ని రంగాల అభ్యున్నతికి కృషి చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు సారంగఫాణి గొడిశాల పరమేష్ ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి గోపాల్ రెడ్డి దేవేందర్ రెడ్డి పైడిపల్లి దేవేందర్ వెంకన్న నెరేళ్ల కుమార్ మోహన్ రెడ్డి కురిమిండ్ల చిరంజీవి తిరుపతిరెడ్డి మల్లారెడ్డి రాజేశ్వర్ రెడ్డి రాజబాబు రాజు యూత్ కాంగ్రెస్ నాయకులు గంగారపు మహేష్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు

ప్రజా గొంతుక అక్టోబర్ 31 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



సెంట్రింగ్ యూనియన్ అభిమానులకు దేవాలయ కమిటీ భక్తులకు డివిజన్ న్యూస్ పేపర్ ప్రేక్షకులకు నా యొక్క కుటుంబ సభ్యులందరికీ దీపావళి పండుగ రోజున అమ్మ వారిని పూజిస్తాము.చీకటిని పారద్రోలుతూ చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటాం.కాంతులు విరజిమ్మే టపాసులు, అందమైన దీపాలతో మన జీవితాలు వెలిగిపోవాలని కోరుకుంటున్నాను దీపావళి వేల లక్ష్మీదేవి మీ ఇంట్లోకి ప్రవేశించి మీ జీవితాలలో వెలుగులను, సంతోషాలను నింపాలని. దీపావళి వేళ వెలిగించే దీపాలు మీ వెంట నిత్యం దివ్యకాంతులను నింపాలని.నియోజకవర్గ ప్రజలందరి కష్టాలను తొలగించి వారిని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో,అష్టైశ్వర్యాలతో, సిరిసంపదలతో వెలుగును నింపాలని ఆ లక్ష్మి దేవి అమ్మ వారిని కోరుకుంటున్నాను.సిరందాసు వెంకటేశ్వర్లు సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షుడు ఇలా బజార్ ఆంజనేయ స్వామి దేవాలయ అధ్యక్షుడు బస్టాండ్ దగ్గర యుపిఎస్ నెంబర్ వన్ అభయ ఆంజనేయ స్వామి దేవాలయ సెక్రెటరీ సామాజిక తెలంగాణ న్యూస్ రిపోర్టర్ ప్రజా గొంతుక డివిజన్ రిపోర్టర్ పయనించే సూర్యుడు డివిజన్ రిపోర్టర్ మన సాక్షి గొంతుక డివిజన్ రిపోర్టర్ దేవరకొండ జిల్లా నల్గొండ ప్రేక్షకులకు భక్తులకు యూనియన్ కార్మికులకు దీపాలి శుభాకాంక్షలు

## రాయికల్ లో ఘనంగా శ్రీ శ్రీ శ్రీ చిన్నజీయర్ స్వామీజీ తిరునక్షత్ర (జన్మదిన) వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రాయికల్




జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ గుడికోట వాడ సమీపంలో పరమహంస పరివ్రాజకులు పరమాచార్యులు జగదాచార్యులు స్వాచార్యులు విశిష్టాద్వైత ప్రవక్తాచార్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామిజీ (జన్మదినం) తిరునక్షత్రం సందర్భంగా శ్రీరామానుజ పాద దాసులు, వికాస తరంగిణి బాధ్యులు, ఆర్.యు.పి.పి.టి జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల సరిత-స్వామి యాదవ్ ల స్వగృహంలో చిన్నజీయర్ స్వామిజీ తిరునక్షత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పండ్లు, ఫలహారాలు, సిరా మహా నైవేద్యం, మంగళహారతులు సమర్పించి తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామివారి మంగళాశాసనములు పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న జీయర్ స్వామి జీ అజ్ఞానమనే చీకట్లను తొలగించడానికి దీపావళి పర్వదినాన అవతరించిన నడిచే నారాయణుడని, అపర రామానుజులని, సాక్షాత్తు శ్రీరామచంద్ర ప్రభువు, మోక్ష ప్రదాత అని అన్నారు. స్వీయ ఆరాధన సర్వ ఆధరణ, మధవ సేవగా సర్వ ప్రాణి సేవ, లోకా సమస్తా సుఖినోభవంతు , సర్వే జనా సుఖినోభవంతు అనే ఆచరణాత్మకత కేవలం సనాతన ధర్మంలోనే కనిపిస్తుందని ఈ విధమైన ఆచరణాత్మకతకు ప్రతిరూపమే చిన్న జీయర్ జీ అని అన్నారు. సమీప భక్తులు స్వామివారి అనుగ్రహం పొంది తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## రాష్ట్ర స్థాయి ఖోఖో జట్టుకు ఖేలో ఇండియా క్రీడాకారుడు ఎంపిక.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ అధ్వర్యంలో జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని మల్లంపల్లి గ్రామములో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఖోఖో టోర్నమెంట్ లో నాలుగు జిల్లాలు పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాలు పాల్గొన్న ఖోఖో లో పెద్దపల్లి జిల్లా అత్యున్నత ప్రదర్శన చేసి విజయం సాధించి మొదటి స్థానం కైవసం చేసుకుంది. సుల్తానాబాద్ ఖోఖో కేలో ఇండియా కేంద్రంలో అంతర్జాతీయ ఖోఖో క్రీడాకారుడు గెల్లు మధుకర్ యాదవ్ కోచింగ్ లో శిక్షణ పొందుతున్న ఖోఖో క్రీడాకారుడు కూకట్ల అఖిల్ యాదవ్ మంచి ప్రదర్శన చేసి రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపిక అయిన కూకట్ల అఖిల్ యాదవ్ ను డివైఎస్ఓ సురేష్ , స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ , అంతర్జాతీయ ఖోఖో క్రీడాకారుడు, కేలో ఇండియా పెద్దపల్లి జిల్లా కోచ్ గెల్లు మధుకర్ యాదవ్, పలువురు సీనియర్ క్రీడాకారులు, తోటి క్రీడాకారులు, తల్లిదండ్రులు, పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

## దేశ ఐక్యతకు, సార్వభౌమత్వానికి కట్టుబడిన వ్యక్తి వల్లభాయ్ పటేల్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

ప్రజా గొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి):







సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని గురువారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు,

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ వల్ల బాయ్ పటేల్ జన్మదినాన్ని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రీయ ఏక్తా దివస్ (జాతీయ ఐకృత దినోత్సవం) వేడుకలుగానిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు,సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ ఐక్యత కోసం చేసిన కృషిని ప్రస్తావించారు. భారతదేశ సంస్కృతి, భాషలు, జీవన విధానాలు భిన్నమైనప్పటికీ అందరం ఒక్కటేనని, ఈ ఐక్యత మన దేశ సార్వభౌమత్వానికి కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఆయన పేర్కొన్నారు,ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది దేశ ఐక్యత, సార్వభౌమత్వానికి కట్టుబడి ఉండే ప్రతిజ్ఞ చేశారు,ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని సర్దార్ పటేల్ జ్ఞాపకాలను స్మరించుకున్నారు.

## గుర్రంపోడు ఎస్సైగా పి మధు ..




ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

గుర్రంపోడు మండల ఎస్ఐగా పసుపులేటి మధు బాధ్యతలు చేపట్టారు ఇప్పటివరకు పని చేసిన ఎస్ఐ నారాయణరెడ్డి సస్పెండ్ కావడంతో నలగొండ విఆర్ లో ఉన్న పీ మధుకు గుర్రంపోడు ఎస్ఐ గా బాధ్యత లు అప్పగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు

## రక్తదానం...మరొకరికి ప్రాణాదానం

షేక్ నవాబ్ జాని, రిపోర్టర్ ప్రజా గొంతుక న్యూస్ , హుజూర్ నగర్





ఈ ప్రపంచంలో ఒక వ్యక్తి మరొక వ్యక్తికి ఇవ్వగలిగే అత్యంత విలువైన బహుమతి రక్తదానం మాత్రమేని రిపోర్టర్ నవాబ్ జాని అన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణానికి చెందిన ఉస్మానియా మస్జీద్ కాంప్లెక్స్ మాజీ రెంట్ కలెక్టర్ షేక్ వలిఅల్లా తండ్రి షేక్ మీరావలి గారికి గురువారం స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ నందు షేక్ నవాబ్ జాని, మహమ్మద్ నసీర్ (హనీ) ఇరువురు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నవాబ్ జాని మాట్లాడుతూ తమ రక్తాన్ని దానం చేయడం అంటే మరొకరి ప్రాణాన్ని కాపాడదంతో సమానమని ప్రాణా పాయస్థితిలో ఉన్నవారిని కాపాడడంలో రక్తదాతలు ప్రాణదాతలుగా నిలుస్తారని అన్నారు. దేశంలో ప్రతి రెండు సెకండ్లకు ఒకరికి రక్తం అవసరమవు తుందని సకాలంలో రక్తం అందక ఎందరో చనిపోతున్నారని సరైన అవగాహన లేనందున రక్తదానం చేసేవారి సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందని ఆయన తెలిపారు. రక్తదాతలు ముందుకొస్తే ఎన్నో ప్రాణాలను కాపడవచ్చని ఇటీవల ఆన్లైన్ లో దాతల వివరాలు అందుబాటులో ఉంచుతూ కొన్ని స్వచ్ఛంద సంస్థలు ముందు కొచ్చినప్పటికీ వీటి గురించి తెలియకపోవడంతో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని జాని అన్నారు. ఈ సందర్భంగా రక్తదానంపై ఉన్న అపోహలను మరియు అర్హతలను నవాబ్ జాని వివరించారు **రక్త దానం హానికరం కాదు**రక్తదానంతో జీవితంలో ఇబ్బందులొస్తాయని చాలామంది భయపడతారు. వాస్తవానికి రక్తం ఇవ్వడం వల్ల సదరు వ్యక్తికి ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తవు. వైద్యులు పరీక్షలు చేసి పూర్తి ఆరోగ్యవంతులని సరిపోయినంత రక్తం ఉందని నిర్ధారించుకున్న తరువాతే మన నుంచి రక్తం తీసుకుంటారు, రక్తదానం చేసిన తరువాత ఆరు నుంచి పన్నెండు వారాలలోపు వ్యక్తికి పూర్తిస్థాయిలో కొత్త రక్తం తయారవుతుంది. ఎలాంటి రక్తహీనత సమస్యలు తలెత్తవు.**ఎవరు రక్తదానం చేయవచ్చు**ఆరోగ్యంగా ఉన్న18 నుంచి 60 సంవత్సరాల లోపు ప్రతి ఒక్కరు రక్తదానం చేయ్యెచ్చుజీవితకాలంలో ఒక వ్యక్తి దాదాపు 168 సార్లు రక్తదానం చేయవచ్చు మత్తు మందులకు అలవాటు పడినవారు, హెపటైటీస్ బి, సి, హెచ్ఐవీ, రక్తపోటు అధికంగా ఉన్న వారు రక్తదానానికి అనర్హులు.ఒకసారి రక్తం ఇచ్చిన తర్వాత మహిళలైతే 6మాసాలు, పురుషులైతే 3 మాసాలు తర్వాతనే రక్తాన్ని రెండవసారి ఇవ్వడానికి వీలుంటుంది.రక్తం ఇచ్చేవారు పూర్తి ఆరోగ్యవంతులై ఉండాలి. ఎటువంటి రుగ్మతలు ఉన్నా రక్తాన్ని స్వీకరించరు.సగటు 45 కేజీల బరువున్న వారు రక్తదానం చేయవచ్చు.

## ఇందిరా గాంధీకి నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్యంలో అనేక సంస్కరణలు చేసి ప్రజాహిత నిర్ణయాలు తీసుకొని ఈ దేశ ప్రజలకు చిరస్మరణీయురాలిగా ఇందిరా గాంధీ నిలిచారన్నారు.యువత ముఖ్యంగా మహిళలు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ఏ విధంగా తమ తమ రంగాల్లో వృత్తి వ్యవహారపరంగా ఎలా ఉండాలో ఇందిరా గాంధీ ఆదర్శమని తెలిపారు. అందుకే మరోసారి ఇందిరమ్మ లాంటి నాయకురాలు ఆమె ఇచ్చిన స్ఫూర్తి ఈదేశ యువత ఆదర్శంగా తీసుకొని దేశ ఐక్యత కోసం జాతీయ భావం ,అభివృద్ధి పెదల పట్ల పూర్తి శ్రద్ధ అన్ని రకాల అంశాలను ప్రాధాన్యత ఇచ్చిన ఇందిరా గాంధీ స్ఫూర్తి ప్రపంచ స్థాయిలో నిలిచిన నాయకురాలని కొనియాడారు. అత్యధిక కాలం ప్రధానిగా చేసిన ఇందిరా గాంధీ కుత్బుల్లాపూర్ ప్రజల పక్షాన ఘన నివాళు లు అర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గూడ ఐలయ్య గౌడ్, రషీద్ భేగ్, జయరాం,బండి శ్రీనివాస్ గౌడ్, రాఘవేంద్ర గౌడ్, ఖాజా భాయ్, పాల కృష్ణ లాల్, మహమ్మద్ షాకీర్, బాలప్ప ,రామిరెడ్డి, జలీల్ భాయ్, తోకల శ్రీను ,మల్లం శ్రీను, బలరాం, వెంకటేశ్వర రెడ్డి ,రాజేశం గౌడ్, నాగరాజు,జనార్ధన్, ధర్మారావు ,భాస్కర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తుకారం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

పేద బదుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఇందిరాగాంధీ
ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట అక్టోబర్ 31



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో సెంటర్ కూడలిలో ఉక్కుమహిళ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 40వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో వర్ధంతి వేడుక ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఇందిరాగాంధీ అని, బ్యాంకులను జాతీయం చేసి పేద ప్రజలకు బ్యాంకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి అని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వారి ఆశయాలను కొనసాగించి బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు మన దేశ కీర్తిని ప్రపంచ నలుమూలలా చాటిచెప్పిన గొప్ప మహిళ ఇందిరాగాంధీ అని కొనియాడారు వారి రాజకీయ వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని శక్తివంతమైన నాయకురాలిగా దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఇందిరాగాంధీ దేశానికి అందించిన నిరూపమాన సేవలు నాటితరం నాయకులకే కాదు నేటి తరం నాయకులకు సైతం స్ఫూర్తిదాయకమని అన్నారు ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, డైరెక్టర్ వెంకటరాజిరెడ్డి,సీనియర్ నాయకులు దుబాసి కృష్ణమూర్తి,చిందం రవి, మాజీ ఎంపీటీసీ గజ్జి ఐలయ్య, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, చల్లా చక్రపాణి, మార్కండేయ, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ ప్రధమ ప్లీనరీని విజయవంతం చేయాలి



ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ కె, శ్రీనివాస్ పిలుపు
సూర్యాపేట లో ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: హైదరాబాదులోని ఆదిభట్లలో నవంబర్ 3న జరిగే ధర్మ సమాజ్ పార్టీ ప్రధమ వార్షికోత్సవ ప్లీనరీ ని విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ సూర్యాపేట జిల్లా కన్వీనర్ కె,శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ని రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే ప్లీనరీ కి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్లీనర్ కి ధర్మసమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజు ముఖ్యంగా అతిథిగా హాజరవుతున్నారని ఈ ప్లీనరీ కి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. బహుజనులు రాజ్యాధికారం దిశగా పోరాటం చేయాలని స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా బహుజనుల జీవితాల్లో మార్పు రాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు నిరంజన్ యాదవ్, జిల్లా కోకన్వీనర్ విజయరామరాజు, మహారాజ్ సైదులు, మహారాజ్ రమేష్, మహారాజ్ అంబేద్కర్, మహారాజ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండలో.పండుగ పూట విషాదం



వలిగొండ.అక్టోబర్ 31 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండల కేంద్రంలో గురువారం దీపావళి పండుగ రోజు విషాదం నెలకొంది మండల కేంద్రానికి చెందిన జీవన్ కిరణ్ అనే ఇద్దరు చిన్నారులు చేపల వేటకు వెళ్లి మూసిలో గల్లంతయ్యారు కిరణ్ అనే చిన్నారి మృతి దేహం లభ్యం కాగా జీవన్ మృతదేహం కోసం పోలీసులు గాలిస్తున్నారు దీంతో వారిరువు కుటుంబాలు కన్నీటి పర్వంతమయ్యారు

# ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ



ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

శంషాబాద్: ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శంషాబాద్ మండల కేంద్రంలో ఏఐటీయూసీ జెండాను జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అన్యపు ప్రభు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఏఐటీయూసీ నిరంతరం పాటుపడుతోందని, కార్మిక సంక్షేమం కోసం కార్యకలాపాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.

# దీపావళి సందర్భంగా వేద పండితుల ఆశీర్వాదం

## అందుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక పురోహితులు రవిశర్మ ఆధ్వర్యంలో శాసనసభ్యుడు వీర్లపల్లి శంకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పండితులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు అందజేసి, ఆయన రాజకీయ జీవితంలో విజయాలు సాధించాలని, ప్రాంత అభివృద్ధి కొరకు కృషి చేయాలని దీవించారు. పురోహితులు ఎమ్మెల్యేను శాలువాలతో సత్కరించి, పండితుల ఆశీర్వాదం అందించారు.

# పేదలకు అండ సీఎం సహాయనిధి





ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చిన్న కొండూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. వైద్య చికిత్స ఖర్చులకోసం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బెల్లి మౌనిక, ప్రసాదం భాగ్యలత, తిగుల్ల ఇందిరమ్మ,లకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచి, వార్డ్ మెంబర్లు, మరియు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కలియుగ దైవానికి సేవ చేయడం పూర్వజన్మ సుకృతం






టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింలు
టిటిడి బోర్డు సభ్యుడుగా ఎంపికైన నర్సిరెడ్డికి ఆశీర్వచనాలు
షాద్ నగర్ లో నర్సిరెడ్డికి ప్రముఖులు, మీడియా ప్రతినిధుల శుభాకాంక్షలు
నిబద్ధతతో సేవలు అందిస్తా - టిటిడి బోర్డు సభ్యుడు నర్సిరెడ్డి

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో




కలియుగ దైవమైన తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామికి సేవ చేసే అవకాశం లభించడం పూర్వజన్మ సుకృతమేనని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింలు అన్నారు. ఇటీవల తెలంగాణ టిడిపి సీనియర్ నాయకుడు నర్సిరెడ్డిని టిటిడి బోర్డు సభ్యుడుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించడంతో ఆయనకు షాద్ నగర్ పట్టణంలో ఉన్న బక్కని నర్సింలు స్వగృహంలో శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా బక్కని నర్సింలు, నర్సిరెడ్డిని శాలువాతో సత్కరించి అక్షింతలు సమర్పించారు. ఈ కార్యాక్రమంలో మీడియా ప్రతినిధులు లట్టుపల్లి మోహన్ రెడ్డి, జర్నలిస్ట్ కేపి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఒగ్గు కిషోర్, కౌన్సిలర్ ప్రతాప్ రెడ్డి, ఇతర ప్రముఖులు కుమార్ గౌడ్, ఉడుకుల యాదయ్య, రఘుమా రెడ్డి, మరియు సిటీ కేబుల్ డైరెక్టర్ ముత్యాలు యాదవ్ పాల్గొన్నారు.ధర్మ పరిపాలన జరగాలితిరుమలలో ధర్మబద్ధంగా పాలించేందుకు టిటిడి బోర్డు కృషి చేయాలని బక్కని నరసింహులు పిలుపునిచ్చారు. నర్సిరెడ్డికి టిటిడి బోర్డు సభ్యుడిగా ఎంపిక కావడం పూర్వజన్మ సుకృతమని వ్యాఖ్యానించారు. స్వామివారి దర్శనానికి భక్తులు ఎప్పుడూ ఆశతో ఎదురుచూస్తున్నారని, దీనిని ప్రతిష్టానుగుణంగా నిర్వహించాలని అభిప్రాయపడ్డారు.నిబద్ధతగా సేవలు అందిస్తా - టిటిడి బోర్డు సభ్యుడు నర్సిరెడ్డితిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడిగా అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, మరియు బక్కని నరసింహులులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, నిబద్ధతతో తన బాధ్యతలను నిర్వర్తిస్తానని నర్సిరెడ్డి స్పష్టం చేశారు.

# బాచుపల్లిలో స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమం



కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

నేడు భారతీయ మహిళా శక్తికి ధైర్య సాహసాలకు ప్రతీక దొరదనం జమీందారీ వ్యవస్థను అంతం చేసిన ధీశాలి హరిత విప్లవంతో పంటలు ఉత్పత్తిని పెంచిన అన్నపూర్ణ గరీబీ హటావో తో పేదరికాన్ని అసమానతల్ని తగ్గించిన మహానేత అలీన విధానమే కాదు అనుబాంబు పరీక్షను చేపట్టిన ఉక్కు మహిళ భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి స్వర్గీయ ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 18 డివిజన్ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, కొలన్ సత్తిరెడ్డి, ఆగం శంకర్ ముదిరాజ్, కొలన్ జీవన్ రెడ్డి, సిహెచ్ జీతయ్య, డివిజన్ అధ్యక్షులు రాజిరెడ్డి, వీరబాబు, మధుసూదన్ రెడ్డి, కృష్ణంరాజు, గంగాధర్, శ్రీనివాస్, శరత్, ప్రవీణ్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు గోంగుల నవీన్, యువజన కాంగ్రెస్ లీడర్ విష్ణు, రఫియా బేగమ్, భిక్షాన, మల్లికార్జున్, వర్మ రాజు, లోకానందం, కోటేశ్వరి, హరినాయక్, నవీన, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# చెడు మీద మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి




తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చ కన్వీనర్ బానోత్ జ్యోతినాయక్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:హైదరాబాద్ అక్టోబర్:31

చీకటిలోనూ వెలుగులు నింపుకునే ఆత్మవిశ్వాసానికి..చెడు మీద మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళిఈరోజు మీ ఇంట వెలిగే జ్యోతులు మీ జీవితమంతా ఆనంద కాంతులు నింపాలని కోరుకుంటూ.. భారతీయ జనతా పార్టీసీనియర్ నాయకులకు..నా తోటి కార్యకర్త సోదర సోదరీమణులకు మరియు శ్రేయోభిలాషులకు అందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలుతెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చ కన్వీనర్ బానోత్ జ్యోతినాయక్

# శ్రీశ్రీశ్రీ బల్కంపేట్ ఎల్లమ్మ ఆలయంలో దర్శించుకున్న

## రోడ్డ అజయ్ కుమార్ దంపతులు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-

శ్రీశ్రీశ్రీ బల్కంపేట్ ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో గురువారం దీపావళి పండుగ కావడంతో రోడ్డ కిష్టయ్య విజయలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ రోడ్డ అజయ్ కుమార్ దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# ఉద్యమకారుల గర్జనను విజయవంతం చేయండి

తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర చైర్మన్
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలనే డిమాండ్ తో నవంబర్ 3 వ తేదీన హనుమకొండ జిల్లా కేంద్రం పబ్లిక్ గార్డెన్ లోని వేణుమాధవ్ ప్రాంగణంలో జరుగు తెలంగాణ ఉద్యమకారుల గర్జన సభను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర కన్వీనర్ గోధుమల కుమారస్వామి పిలుపునిచ్చారు. హనుమకొండ ప్రెస్ క్లబ్ లో గురువారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన సభ గోడ పత్రికలను విడుదల చేసి ఆయన మాట్లాడారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల పేరుతో ఆంధ్ర ప్రాంతాన్ని తెలంగాణలో కలిపిన నాటి నుండి 2014 లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించేవరకు తెలంగాణ ప్రాంతంలో జరిగిన దోపిడీ, అణచివేతలపై పోరాటం చేసిన ఉద్యమకారులను, ఉద్యమ కుటుంబాలను గుర్తించి వారికి అన్ని విధాల న్యాయం చేయాలని ఆయన అన్నారు. గడిచిన ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టోలో పేర్కొన్నా విధంగా ఉద్యమకారులకు అన్ని విధాలుగా సహాయం అందించాలని అన్నారు. ఉద్యమకారులను గుర్తించడానికి స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన కమిటీని నియమించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానం చేసినట్లుగా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఉద్యమకాలంలో నష్టపోయిన వారిని గుర్తించి వారికి ఉద్యోగాలు ఇవ్వాలని, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ లాంటి సంస్థలను స్థాపించి తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, ఆర్టిసి యూనియన్ లను పురరుద్ధరించాలని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం అక్రమంగా తొలగించిన 469 మంది ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలనే, తెలంగాణ ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్యమకారులకు అవకాశం కల్పించాలనే తదితర డిమాండ్లతో జరుగు ఉద్యమకారుల గర్జన సభకు తెలంగాణ నలుమూలల నుండి ఉద్యమకారులు హాజరై సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల జాక్ రాష్ట్ర కన్వీనర్ అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యమకారుల పోరాటాలు, వారి ప్రాణ త్యాగాలు లేకుంటే తెలంగాణ సాధ్యమయ్యేది కాదని అలాంటి త్యాగధనులు తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని, ఎన్నికల హామీల్లో చెప్పినట్లుగా ఉద్యమకారులను గుర్తించి వారికి ఇంటి స్థలాలతో పాటు విద్యా, ఉద్యోగ, వైద్య సహాయం అందించాలని కోరుతూ జరిగే ఈ సభకు టి జె ఎస్ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ తదితర ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. తెలంగాణ సాధించుకున్న ఉద్యమకారులు తెలంగాణ ఆకాంక్షలు సాధించుకునే పోరాటంలో కూడా ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల వేదిక వరంగల్ జిల్లా కన్వీనర్ కోంధ్ర నర్సింగరావు, బి ఎల్ ఎఫ్ జిల్లా నాయకులు ఇతమ్ నగేష్, ఆర్టీసీ నాయకులు రవీందర్, తెలంగాణ సాంస్కృతిక విభాగం నాయకులు బుల్లెట్ వెంకన్న, గడ్డం శరత్, బి.సి కులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు సోమిడి అంజన్ రావు, మాజీ కార్పొరేటర్ నయీం, తెలంగాణ ఆకాంక్షల వేదిక నాయకులు అమ్జద్ బేగ్, నవరత్న ఆనంద్, దుర్గదాస్, దార సూరి, మొషిన్, ఏస్ కె బాబు, గోపనబోయిన రాజు, రుద్రోజు నవీన్, గౌస్ తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక




రుణమున్న ప్రతి రైతుకు మాఫీ చేయడంఖాయంబిప్రజావేదికల పైన ప్రసంగాలు ఇచ్చినంత మాత్రాన నిజాలు అబద్ధాలు అవ్వవు సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రైతు రుణమాఫీ చేస్తామని పదేళ్లపాటు కాలయాపన చేసి అన్నదాతలను నిలువునా మోసం చేసిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు రుణమాఫీ పై మాట్లాడే నైతిక హక్కు లేదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి విమర్శించారు గురువారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేపట్టిన సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారుఅన్ని వనరులున్న తెలంగాణను 7లక్షల 12 వేల కోట్ల అప్పుచేసి అప్పుల కుప్పగా మార్చింది మర్చిపోయారా అని ప్రశ్నించారు మీరు చేసిన అప్పుల ఫలితంగా ప్రతినెల 5600 కోట్ల రూపాయల మిత్తి చెల్లించాల్సి వస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు మీటింగ్లల్లో రైతుల చేత చేతులెత్తించడం కాదని రుణమాఫీ అంశంలో బహిర్గతంగా చర్చకు రావాలని ఎమ్మెల్యే సూచించారు సీఎం పదవి చేపట్టిన నాటి నుంచి నేటి వరకు నిర్విరామంగా ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా 18 గంటలు పనిచేసే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత మీకు లేదని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు అభివృద్ధి అంటే కాలేజీలు కార్యాలయలే కాదని గ్రామ గ్రామంలో ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించిన నాడే సర్వతో ముఖాభివృద్ధి సాధించిన వారమవుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు పదవులు పోయి పది నెలలు కాకముందే కారు కూతలు కూసే నాయకులు ముందు ఆసుపత్రులలో చేరి మంచి వైద్యం చేయించుకోవాలని సలహా ఇచ్చారు నియోజకవర్గ ప్రజలందరికీ ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు, పింఛన్లు, రుణమాఫీ, విద్యుత్ రాయితీ, సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం రేషన్ కార్డులతో సహా అన్ని రకాలైన ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ అందజేస్తామని ఎమ్మెల్యే కార్యకర్తలకు భరోసా కల్పించార గతంలోఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కేవలం బి ఆర్ ఎస్ కార్యకర్తలకు నాయకుకు మాత్రమే వేదికగా ఉండేదని నేడు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రజలందరూ స్వేచ్ఛగా క్యాంపు కార్యాలయానికి వచ్చి వెళ్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నే విజయడంక మోగిస్తుందని ఇందులో ఎటువంటి సందేహం లేదని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు సంబంధించిన 592 మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు ఈకార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెబ్బేరు, శ్రీరంగాపురం, పెద్దమందడి, ఖిల్లా గణపురం, వనపర్తి, రేవల్లి, గోపాల్పేట, ఏదుల మండలాల నాయకులు గ్రామాల నాయకులు లబ్ధిదారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కులగణన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల



మేడ్చల్ జిల్లా ప్రజా గొంతుక

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన పై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంతరావు,కూన శ్రీశైలం గౌడ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి , ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి , మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి జంగయ్య యాదవ్, అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, నక్క ప్రభాకర్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా భారత దేశ తొలి మహిళా ప్రధాన మంత్రి, ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ, భారత ఉప ప్రధాని,తొలి హెూమ్ శాఖ మంత్రి సర్దార్ వల్లభ్ భాయి పటేల్ జయంతి సందర్భంగా నాయకులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# మాజీ ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీకి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే

వనపర్తి జిల్లా: ప్రజా గొంతుక



వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఈరోజు భారతదేశ మాజీ ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరు కలిసి ఇంద్ర పార్క్ దగ్గర ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ ఇందిరాగాంధీ 1942 మార్చి 26న ఫిరోజ్‌గాంధీని వివాహమాడారు. ఆమెకు ఇద్దరు కుమారులు. 1955లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ, పార్టీ ఎన్నికల కమిటీలలో సభ్యురాలిగానియమితులయ్యారు. 1958లో కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు సభ్యురాలిగానియమితులయ్యారు. ఏఐసిసి జాతీయ సమగ్రతా మండలి ఛైర్ పర్సన్‌గాను, 1956లో అఖిల భారత యువజన కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గాను పనిచేశారు. 1959లో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని చేపట్టి 1960 వరకు ఆ పదవిలో కొనసాగారు. 1978లో మళ్ళీ అదే పదవిని చేపట్టారు.1964 ఆగస్టులో రాజ్యసభకు ఎన్నికైన ఇందిరాగాంధీ 1967 ఫిబ్రవరి వరకు పనిచేశారు. నాలుగు, ఐదు, ఆరు లోక్‌సభలో ఆమె సభ్యురాలిగా ఉన్నారు. ఏడవ 1980లో లోక్ సభకు ఆమె రాయ్ బరేలీ ఉత్తరప్రదేశ్, మెదక్ ఆంధ్రప్రదేశ్ నుంచి ఎన్నికయ్యారు. తరువాత మెదక్ స్థానాన్ని ఉంచుకుని రాయ్ బరేలీ స్థానాన్ని వదులుకున్నారు. 1967–77లోను తిరిగి 1980లోను కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేతగా ఎన్నికయ్యారు.ఆచరించడంలో తనదైన ప్రత్యేకతను ఇందిరాగాంధీ చాటుకున్నారు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారత తొలి ఉప ప్రధాని ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగానివాళులర్పించడం జరిగింది 1928లో పటేల్ బార్డోలీ భూస్వాములను పెంచిన పన్నులకు వ్యతిరేకంగా వారి ప్రతిఘటనలో విజయవంతంగా నడిపించారు. బార్డోలీ ప్రచారానికి అతని సమర్థవంతమైన నాయకత్వం అతనికి సర్దార్ "నాయకుడు" అనే బిరుదును సంపాదించిపెట్టింది మరియు ఇక నుండి అతను భారతదేశం అంతటా జాతీయవాద నాయకుడిగా గుర్తించబడ్డాడు. అతను



ఆచరణాత్మక, నిర్ణయాత్మక మరియు క్రూరమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు.1917 నుండి 1924 వరకు పటేల్ అహ్మదాబాద్ యొక్క మొదటి భారతీయ మునిసిపల్ కమీషనర్‌గా పనిచేశాడు మరియు 1924 నుండి 1928 వరకు ఎన్నికైన మునిసిపల్ ప్రెసిడెంట్‌గా పనిచేశాడు. పటేల్ మొదటిసారిగా 1918లో గుజరాత్‌లోని కైరా రైతులు, రైతులు మరియు భూస్వాముల భారీ ప్రచారాలను ప్లాన్ చేసినప్పుడు తనదైన ముద్ర వేశారు . భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్నప్పటికీ పూర్తి వార్షిక ఆదాయ పన్నులను వసూలు చేయాలనే బొంబాయి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకించాడు .

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలిగేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ మున్సిపల్ కౌన్సిలర్స్ కో ఆప్షన్ నెంబర్స్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ వికలాంగుల మత్స్యకార సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ సేవాదళ్ ఐ ఎన్ టి యు సి అన్ని వార్డుల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాలలో జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నారు

# ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలి.




సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శి డిమాండ్
వలిగొండ అక్టోబర్ 31 ప్రజా గొంతుక ప్రతినిధి.

రైతులు ధాన్యాన్ని మార్కెట్లలో పోసి నెలలు గడుస్తున్న ప్రభుత్వం నేటికీ మార్కెట్లను ప్రారంభించకపోవడం రైతులపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందని ఇప్పటికైనా వెంటనే మార్కెట్ లను ప్రారంభించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు గురువారం రోజున మండల పరిధిలోని సంగెం గ్రామంలో నెల రోజుల నుండి పేరుకుపోయిన ధాన్యం కుప్పలను సిపిఎం ఆధ్వర్యంలో పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు మద్దతు ధర కోసం ప్రభుత్వ ఐకెపి,సింగల్ విండో కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొచ్చి పోస్తే కొనుగోళ్లను ప్రభుత్వం నేటికీ ప్రారంభించకపోవడం వల్ల అకాల వర్షాలతో ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని అర్థం చేయిస్తుందన్నారు ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే కొనుగోళ్ళను ప్రారంభించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి మండల కమిటీ సభ్యులు భీమనబోయిన జంగయ్య,మండల నాయకులు మెట్టు రవీందర్ రెడ్డి, వర్కట్ పల్లి గ్రామ శాఖ కార్యదర్శి గూడూరు బుచ్చిరెడ్డి,సిపిఎం నాయకులు అంగిటి దేవేందర్ రెడ్డి, కేసాని మల్లేశం,పన్నాల పాండు రెడ్డి,రొండి మల్లేశం,రైతులు నకిరేకంటి బాలయ్య,మేడబోయిన శ్రీనివాస్,సురకంటి లింగారెడ్డి,జక్కుల వెంకటేశం,తదితర రైతులు పాల్గొన్నారు

ప్రజా గొంతుక
E-Paper.prajagonthukadigital.net
శుక్రవారం 1 నవంబర్ 2024

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా "జాతీయ ఐక్యత దినోత్సవం" వేడుకలు ఘనంగా నిర్వహించిన జిల్లా ఎస్పీ శ్రీ. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి):

స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జయంతి "జాతీయ ఐక్యత దినోత్సవం" ను పురస్కరించుకుని ఈ రోజు ఉదయం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోశ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా "జాతీయ ఐక్యత దినోత్సవం" కార్యక్రమాన్ని ఏక్తా దివస్ ప్రతిజ్ఞ నిర్వహించి, జాతీయ ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించి, సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి చిత్రపటానికి జిల్లా ఎస్పీ శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్ గారు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందితో . ఎస్పీ గారు దేశంలో ఐక్యమత్యాన్ని, దేశ సమగ్రత కాపాడుతామని ఏక్తా దివాస్ ప్రతిజ్ఞ చేయించారు,ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... భారత ప్రథమ హెూంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, ఆయన జయంతి రోజైన అక్టోబరు 31వ తేదీన "జాతీయ ఐక్యత దినోత్సవం"గా ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశ ప్రజలను ఐక్యతా భావన వినిపించిన సర్దార్ పటేల్ ఆదర్శనీయుడని, స్వేచ్ఛా, స్వాతంత్రం ఫలాలను మనమందరం పొందుతున్నట్లు ఎస్పీ గారు తెలిపారు. ఆయన భారత హెూం శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే భారతదేశంలోని 565 సంస్థానాలను భారత ప్రభుత్వంలో ఆయన విలీనం చేయడం జరిగిందనీ, అందులో భాగంగానే నిజాం పాలనలో వున్న మన తెలంగాణ రాష్ట్రానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి పోరాట పటిమతో 1948 సెప్టెంబర్ 17న భారత దేశంలో విలీనం కావడం జరిగింది. వారి ఆశయాలకు తగ్గట్లుగా దేశ ప్రజలు కులమతాలకు అతీతంగా ఉంటూ దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, తోటి వారితో స్నేహపూర్వకంగా, సోదరభావంతో మెలిగితే శాంతిభద్రతల సమస్యలు తలెత్తవనిమాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అవుతుందని ఎస్పీ తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి, శ్రీ. ఎస్.మహేందర్ గారు, డిఎస్పి, శ్రీ.రంగ నాయక్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, సందీప్ రెడ్డి, రిజర్ ఇన్స్పెక్టర్ శ్రీ.షైలెందర్ గారు జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఐటియుసి 105వ, సంవత్సర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్మిక రాజ్య స్థాపనకు సిద్ధం కావాలి: ఏఐటియుసి.ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్

ప్రజా గొంతుక న్యూస్ , ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు అక్టోబర్ 31: దేశ వ్యాప్తంగా ఏఐటియుసి 105వ,సంవత్సర ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా జరుపుకుంటున్న సందర్భంగా, ములుగు జిల్లాలోని తొమ్మిది మండలాలలో ఏఐటియుసి జెండాలను ఆవిష్కరించు కోవడం జరిగినది. ఈ సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని మసీద్ సెంటర్లో, వ్యవసాయ మార్కెట్ యార్డులో పాల్గొన్న ఏఐటియూసీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ, 1920, అక్టోబర్ 31వ తేదీన ఆవిర్భవించిన ఏఐటియుసి నాటి నుండి, నేటి వరకు కార్మిక హక్కులు, సంక్షేమం కోసమే పనిచేస్తుందనీ అన్నారు. పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం, కుదించడం కోడ్స్ గా మార్చడం ద్వారా కార్మికులకు ద్రోహం చేయడమే అన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు, సుప్రీంకోర్టు తీర్పు ను సైతం అమలు చేయడం లేదన్నారు. నేటికీ రూ,3000/–ల వేతనం తో పినిచేస్తున్న కార్మికులు ఉన్నారు అంటే, ప్రభుత్వాలు ఎవరికి కోసం పనిచేస్తు న్నాయో కార్మికవర్గం ఆలోచన చేయాలని అన్నారు. అందుకే ఈ బూర్జువా, భూస్వామ్య, పెట్టుబడీ, వర్గాల నుండి విముక్తి పొందాలంటే కార్మిక రాజ్య స్థాపనకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ప్రజాసంఘాల నాయకులు ముత్యాల రాజు, తనుగుల రాజు, నాగరాజు, రాజయ్య, మిరియాల రవి, రాజు, లావుడ్య రామన్న,మొలుగూరి రాంబాబు,రొంటాల రమేష్, బిక్షపతి, రాజు, నరేష్,రవి, తదితరులు పాల్గొన్నారు.

## హెూంగార్డుల సంక్షేమానికి ఎల్లావేళలా కృషి చేస్తాం... పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :






రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజీ రామగుండం పోలీస్ కమీషనరేట్ ఎఆర్, స్పెషల్ పార్టీ, వివిధ వింగ్స్ సిబ్బంది మరియు కమీషనరేట్ పరిధి హెూం గార్డ్ సిబ్బంది తో నిర్వహించిన దర్బార్ కు హాజరైె సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. సీపీ మాట్లాడుతూ,, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది ఎవరైనా సమస్యలు ఉంటే నేరుగా తనని సంప్రదించవచ్చని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పోలీస్ శాఖ ఉన్నతాధికారులు సిబ్బంది కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని తెలిపారు. క్రమశిక్షణ కలిగిన పోలీస్ శాఖలో పనిచేస్తూ నిబంధాలు అధికారం చేస్తే భవిష్యత్తులో శాఖ పరమైన ఇబ్బందులు ఎదురవుతాయని వివరించారు.రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ లలో 494 మంది హెూంగార్డులు విధులు నిర్వహిస్తున్నారని, పోలీసు శాఖలో అంతర్గత భాగమని, పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని, ప్రతి పోలీస్ స్టేషన్ లో పోలీసు సిబ్బందితో బాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహించారని, ఇక ముందు కూడా ఇదే స్ఫూర్తితో పనిచేయాలని ఆకాంక్షించారు.పోలీస్ శాఖలో పని చేస్తున్నప్పుడు సర్వీస్ నియమాలకు విరుద్ధంగా ప్రవర్తించరాదని, డ్యూటీలో ఉన్న ఆఫ్ డ్యూటీలో ఉన్న పోలీస్ శాఖ ప్రతిష్టను భంగపరిచే విధంగా ప్రవర్తించరాదని, అందరూ క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. కొంతమంది వారి స్వలాభం కోసం మిమ్మల్ని ప్రలోబాలకు గురిచేస్తే యూనిఫాం సర్వీసలో ఉండి నిరసనలు చేయవద్దని క్రమశిక్షణ కలిగి పోలీస్ శాఖ లో పనిచేస్తూ నిబంధనలు అతిక్రమిస్తే భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను వివరించారు. మీమీ సమస్యలు ఏమైనా ఉంటే వారి అధికారులకు,ఎసిపి లకు,డిసిపిలకు లేదా సిపి కార్యాలయం కు నేరుగా వచ్చి తెలపాలని సూచించారు. పోలీస్ శాఖకు మచ్చ తెచ్చే విధంగా వ్యవహరించకూడదని కోరారు.మీ సమయాలు ఏమైనా ఉంటె రిపోర్టు రూపంలో ఉన్నతాధికారులకు పంపుతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్ , ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఎ ఆర్ ఏసీపీలు ప్రతాప్, సుందర్ రావు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, పి సి ఆర్ ఇన్స్పెక్టర్ రవీందర్,శ్రీధర్, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్, ఆర్ఐ మల్లేశం, సంపత్, ఎస్ఐ లు, సిబ్బంది, హెూం గార్డ్స్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రోత్సాహకం అందజేసిన ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు అక్టోబర్ 31 : కళా ఉత్సవ్ – 2024 కార్యక్రమంలో భాగంగా, ములుగు జిల్లాలోని వివిధ మండలాలలో పోటీలో పాల్గొని, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు నవంబర్ 1, రెండవ తేదీలలో హైదరాబాద్ హైటెక్ సిటీలో నిర్వహించే రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ 2024 కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎర్రబెల్లి మనోజ్ కుమార్, ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ పదివేల రూపాయలు ప్రోత్సాహకం అందజేశారు. విద్యార్థులంతా రాష్ట్ర స్థాయిలో జరిగే కళా ఉత్సవ్ కార్యక్రమంలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో కూడా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హామద్ పాషా, మాజీ ఎంపిటిసి రాజు, జిల్లా నాయకులు ఏషిక బిక్షపతి, విద్యార్థులు, వారి తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి

/కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే వేముల వీరేశం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో నకిరేకల్ నియోజకవర్గం ఉప్పలగూడెం కు చెందిన బొబ్బలి నరసింహ రెడ్డి దంపతులు ఇద్దరు దుర్మరణం చెందారు, సమాచారం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చౌటుప్పల్ గవర్నమెంట్ హాస్పిటల్ కు వచ్చి కుటుంబ సభ్యులను ఓదార్చారు మృతదేహాలను పోస్టుమార్టమ్ అనంతరం అంబులెన్సు లో తీసుకెళ్లారు.ఆయన వెంట చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, ఎర్ర శంకర్, గుండె బోయిన మహేష్, యానాల రాజ శేఖర్ రెడ్డి, పాశం జానీ,తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా "జాతీయ ఐక్యత దినోత్సవం" వేడుకలు.

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :






జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రామగుండము పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి సర్ధార్ వల్లబాయి పటేల్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందితో .సిపి దేశంలో ఐక్యమత్యాన్ని, దేశ సమగ్రత కాపాడుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ,,భారత ప్రథమ హెూంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, ఆయన జయంతి రోజైన అక్టోబరు 31వ తేదీన "జాతీయ ఐక్యత దినోత్సవం"గా ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశ ప్రజలను ఐక్యతా భావన వినిపించిన సర్దార్ పటేల్ ఆదర్శనీయుడని, స్వేచ్ఛా, స్వాతంత్రం ఫలాలను మనమందరం పొందుతున్నట్లు సిపి తెలిపారు. ఆయన భారత హెూం శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే భారతదేశంలోని 565 సంస్థానాలను భారత ప్రభుత్వంలో ఆయన విలీనం చేయడం జరిగిందనీ, వారి ఆశయాలకు తగ్గట్లుగా దేశ ప్రజలు కుల మతాలకు అతీతంగా ఉంటూ దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, తోటి వారితో స్నేహపూర్వకంగా, సోదరభావంతో మెలిగితే శాంతిభద్రతల సమస్యలు తలెత్తవని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్ , ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఎ ఆర్ ఏసీపీలు ప్రతాప్, సుందర్ రావు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, పి సి ఆర్ ఇన్స్పెక్టర్ రవీందర్,శ్రీధర్, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్, ఆర్ఐ మల్లేశం, సంపత్, ఎస్ఐ లు, సిబ్బంది, హెూం గార్డ్స్ పాల్గొన్నారు.

## టి ఎస్ ఆర్ టి సి భద్రాచలం నుండి అరుణాచలం కు స్పెషల్ బస్సు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం తమిళనాడులోని అరుణాచల ప్రయాణానికి ఒక్కొక్కరికి రూ.4 వేలు గా సంస్థ నిర్ణయించింది. భద్రాచలం, పాల్వంచ, కొత్తగూడెం మరియు చుట్టుపక్కల ప్రాంతాల వారు తమ దగ్గరలోని బస్టాండ్ తో పాటు సమీప టీఎస్ ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్లలోనూ బుక్ చేసుకోవచ్చని..ఈ టూర్ ప్యాకేజీకి సంబందించిన గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులకు భద్రాచలం ఆర్ టి సి శుభవార్త తెలిపింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా ..నవంబర్ 15న అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షిణ కు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును టి జి ఆర్ టి సి భద్రాచలం నుంచి బస్సులను నడపాలని నిర్ణయించింది. ఈ బస్సు నవంబర్ 13 న రాత్రి 8 గంటలకు భద్రాచలం బస్టాండ్ నుంచి బయలుదేరి విజయవాడ మీదుగా శ్రీకాళహస్తి, కాణిపాకం, శ్రీపురం (గోల్డెన్ టెంపుల్ ) లను దర్శింపచేసి.. 14 వ తేది రాత్రి 10 గంటలకు అరుణాచలం చేరుతుంది. అరుణాచలేశ్వర స్వామి వారి గిరి ప్రదక్షిణ పూర్తయిన తర్వాత నవంబర్ 15 వ తేదీ సాయంత్రం 5 గంటలకు బయలుదేరి నవంబర్ 16 వ తేదీ సాయంత్రం 4 గంటలకు భద్రాచలం చేరుకుంటుందని తెలిపారు. ఈ టూర్ ప్యాకేజీ ధరను సమాచారం కోసం7386326102,7382856625 9347797952 ఫోన్ నంబర్లను సంప్రదించగలరని భద్రాచలం డిపో మేనేజర్ బి. తిరుపతి తెలిపారు.

# ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం వేడుకలు



## ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

జిల్లా పోలీసు కార్యాలయములో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. సర్దార్ వల్లబాయి పటేల్ చిత్రపటానికి పూలమాల వేశారు నివాళి అర్పించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందితో దేశంలో ఐక్యమత్యాన్ని, దేశ సమగ్రత కాపాడుతామని అదనపు ఎస్పి లు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి లు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం నందు ఏఆర్ డిఎస్పీ నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, ఆర్ ఐ నారాయణ రాజు, ఆర్ ఎస్ ఐ లు సాయిరాం, సురేష్, అశోక్, రాజశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి ఉక్కుమనిషి వల్లభాయ్ పటేల్ జయంతిని ఘనంగా సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ అక్టోబర్ 31

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల పరిధిలోని పెద్దవార్వాల్ గ్రామంలో గురువారం మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ వర్ధంతిని, భారతదేశ తొలి హెూం శాఖ మంత్రి వల్లభాయ్ పటేల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి వర్ధంతి, జయంతిని గ్రామస్తులు అందరూ కలిసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కటికే భారతి బాయి కి మంజూరైన చెక్కును పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశం మేరకు టిపిసిసి మెంబర్ పి.నర్సింహారావు పార్టీ కార్యకర్తలు కలిసి లబ్ధిదారులకు చెక్కును అందించారు.టిపిసిసి నెంబర్ నరసింహారావు మాట్లాడుతూ పేద ప్రజల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ బాలస్వామి, బిఎల్ఓ వీరన్న, దిగంబర్ రావు, వార్డ్ మెంబర్స్ పల్లె నర్సింలు, రాములు, సిహెచ్ వెంకటేష్, వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పర్యాటక చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి



దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన కౌన్సిలర్లు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, టీ పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ పటేల్ రమేష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి గురువారం దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన 41వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ షఫీ ఉల్లా, 48వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ వెలుగు వెంకన్న తదితరుల ఉన్నారు.

# చెడు మీద మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి

బిజెపితెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చ కన్వీనర్ బానోత్ జ్యోతినాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:హైదరాబాద్ అక్టోబర్:31



చీకటిలోనూ వెలుగులు నింపుకునే ఆత్మవిశ్వాసానికి..చెడు మీద మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళిఈరోజు మీ ఇంట వెలిగే జ్యోతులు మీ జీవితమంతా ఆనంద కాంతులు నింపాలని కోరుకుంటూ.. భారతీయ జనతా పార్టీపార్టీ సీనియర్ నాయకులకు..నా తోటి కార్యకర్త సోదర సోదరీమణులకు మరియు శ్రేయోభిలాషులకు అందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలుబిజెపితెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చ కన్వీనర్ బానోత్ జ్యోతినాయక్

# ఇందిరమ్మ పాలన దేశానికి ఆదర్శం

ప్రజా గొంతుక/బచ్చన్నపేట మండలంఇందిరమ్మ లాంటి నాయకురాలు





ఆమె ఇచ్చిన స్ఫూర్తి ఈ దేశ యువత ఆదర్శంగా తీసుకోవాలని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో పార్టీ ఆఫీస్ వద్ద ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా





వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో అనేక సంస్కరణలు చేసి ప్రజాహిత నిర్ణయాలు తీసుకొని ఈ దేశ ప్రజలకు అమ్మగా ఇందిరా గాంధీ చిరస్మరణీయం అని పేర్కొన్నారు. నేటికి కూడా అన్ని ప్రభుత్వాలు ఇందిరమ్మ పాలన తేవాలని ఆదర్శంగా తీసుకుని చిరస్థాయిగా నిలిచారని అన్నారు.ఈరోజు యువత ముఖ్యంగా మహిళలు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ఏ విధంగా తమ తమ రంగాల్లో వృత్తి వ్యవహారపరంగా ఎలా ఉండాలో ఇందిరమ్మ ఆదర్శమన్నారు. దేశ ఐక్యత కోసం జాతీయ భావం, అభివృద్ధి పేదల పట్ల పూర్తి శ్రద్ధ అన్ని రకాల అంశాలను ప్రాధాన్యత ఇచ్చిన ఇందిరా గాంధీ స్ఫూర్తి ప్రపంచ స్థాయిలో నిలిచిన నాయకురాలు అని కొనియాడారు. అత్యధిక కాలం ప్రధానిగా చేసిన ఇందిరా గాంధీకి కాంగ్రెస్ పక్షాన ఘన నివాళులు అర్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి,ఓ బి సి సెల్ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్, కిసాన్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ జంగిటి నరేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దాచేపల్లి నర్సింగరావు, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజేష్ ఖన్నా, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కురాకుల రవి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు అమ్ రాజ్ భాగ్యలక్ష్మి ,గ్రామ శాఖ అధ్యక్షులు అక్కిరెడ్డి శ్రీధర్ ,గణపురం నాగేష్ ,నిమ్మ కరుణాకర్ రెడ్డి, దాసరం శ్రీనివాస్ రెడ్డి, బత్తిని వెంకటేష్,సీనియర్ నాయకులు బాలకిషన్ గౌడ్, ఎండి మసూద్, ఆముదాల మల్లారెడ్డి, ఈదులకంటి వెంకటరెడ్డి, గిద్దల రమేష్, దేవరకొండ రమేష్, చల్ల సురేందర్ రెడ్డి, జ్యోతి భాస్కర్, నిమ్మ కరుణాకర్ రెడ్డి,ఎద్దు హరీష్ ,తిరుపతి రెడ్డి, నీల రమేష్, బోయిని కొండ స్వామి, అవధూత శ్రీనివాస్, గుర్రపు బాలరాజు, బుచ్చిబాబు,గంగరబోయిన మహేందర్ , చెవుల రాజేశం, హరికృష్ణ , జంగిటి సిద్ధులు, కంతం కరుణాకర్, పస్తం పోచయ్య,సిరిపాటిరామదాసు,చింతల కర్ణాకర్ , వద్ది ఎల్లయ్య, పిట్టల రాములు , నీల జంపాయ, నీల నవీన్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు